# ఛాలెంజ్!




ఎ.యం. అయోధ్యారెడ్డి

"గురూ! మన ఆఫీసరుగారికి క్రికెట్ కామెంటరీ వినే అలవాటుందా ?" జారిపోతున్న ఉత్సాహాన్ని కూడగట్టుకుంటూ తన చుట్టూ మూగినవార్ని ప్రశ్నించాడు ఎల్డీసీ రాంబాబు

"ఏంటి మహాత్మా అట్నుంచి నరుక్కొద్దామనుకుంటున్నావా ? లాభంలేదు నాకు తెల్సినంత వరకూ ఆయనకా పిచ్చిలేదు—" అన్నాడు టైపిస్టు రంగారావు మరో మార్గం వెతుక్కోమన్నట్లుగా రాంబాబు వంక చూస్తూ

"ఏమో! ఆయనకా పిచ్చి వుందేమో యెవడు చూశాడు ?" అనుమానం వ్యక్తం చేశాడు డిస్పాచ్ క్లర్కు రామనాథం కళ్ళద్దాలను కర్చీఫ్‌తో తుడుచుకుంటూ

"నేను చాలాసార్లు చూశాను గురూ! ఆయనగారి ఛాంబరులో యెప్పుడూ ట్రాన్సిస్టర్ వున్నట్లుగా గుర్తులేదు అయినా ఆ కర్కోటకుడికి అంత హ్యూమర్ కూడానా ? అసలు క్రికెట్ అనే ఆటొకటుందనీ, దానికి రన్నింగ్ కామెంటరీ ప్రసారం చేస్తారనీ, జనం దాన్ని వదలకుండా వింటారనీ యింకా "

"అబ్బా నీ సుత్తి కొంచెం ఆపవయ్యా వెంకట్రావూ "అంటూ యుడీసీ వెంకట్రావు మాటల్ని మధ్యలోనే అడ్డుకున్నాడు సెక్షనాఫీసరు రమణారెడ్డి

అతనిమీదున్న గౌరవంవల్ల వెంట్రావుతో సహా అంతా మౌనం వహించారు రమణారెడ్డి లేచాడు తన టేబుల్ వద్దనుంచి కదిలి రాంబాబు దగ్గర కొచ్చాడు పాంటు జేబుల్లో వుంచుకున్న రెండు చేతుల్లోంచి కుడిచేతిని కొద్ది పేపటికోసం బయటకు తీసాడు ఆ కుడి చేతిని తీసుకెళ్ళి రాంబాబు భుజంమీద వేసి అలవోకగా తట్టాడు— "నీకు సెలవు కావాలి కదూ రాంబాబూ !" అన్నాడు స్టైల్‌గా నిలబడుతూ

"అవునుసార్ చాలా అర్జంటు—"

"ఎందుకోయ్ ?"

"మా మరదలు పెళ్లి సార్ ! ఇవిగో శుభలేఖలు" చంకలో ఉన్న శుభలేఖల కట్ట నోసారి అందరికీ చూపిస్తూ అన్నాడు

"ఎన్ని రోజులు కావాలి ?"

"కనీసం వారం రోజులు సార్ !"

"అబ్బా అన్ని రోజులెందుకోయ్ ?"

"పనులు సార్ ! ఊపిరి సలుపనివ్వని పనులున్నాయి ఈ పెళ్లికి అన్నీ నేనే సార్ ! దగ్గరుండి చూసుకోవాలి పెళ్లంటే ఊరికే అవుతుందా సార్ !"

"ఐసీ !" రమణారెడ్డి రాంబాబు భుజంమీద వేసిన తన కుడిచెయ్యి వెనక్కి తీసేసుకున్నాడు మరోక్షణంలో అది పుట్టలోకి దూరిపోయిన పాములా అతని పాంటు జేబులోకి వెళ్ళిపోయింది

రమణారెడ్డి ఒక్క సీట్లో కూర్చునప్పుడు తప్ప — నిలబడి వున్నపుడూ, నడుస్తున్నపుడూ అతని చేతులు బయటుండటం ఎవ్వరూ చూడలేదు అసలతను పాంటుజేబులు రెండూ చేతులుంచుకోడానికే కుట్టిస్తాడని అనుకొంటారందరూ

"చూడు మిస్టర్ రాంబాబూ ! మన ఆఫీసరుగారి పేరేమిటో నీకు తెలుసా ?" రమణారెడ్డి ప్రశ్నించాడు

"తెలుసండీ వినాయకరావుగారు —"

"అసలు పేరు కాదు మన ఆఫీసులో వాడుకలో ఉన్నది —"

"కర్కోటకుడు— " ఈసారి రాంబాబు కాకుండా మరెవరో చెప్పారు జవాబు

"కరెక్ట్ ! మరి మన కర్కోటకుడెంత స్ట్రిక్టో కొత్తగా ఈ ఆఫీసుకొచ్చావు గనుక నీకు తెలియకపోవచ్చు అతను మస్కారాయుళ్లను చాలా దూరంగా ఉంచుతాడు తప్పుచేసి నంగి నంగి జవాబులు చెప్పినా, సెలవుకోసం డొంక తిరుగుడు కారణాలు చూపించినా అసలుకే మోసం వొస్తుంది అన్యాయాన్ని సహించడు అవినీతి అంటే వాంతి చేసుకుంటాడు మిలటరీ లోంచి వచ్చిన మనిషి అతను—అండర్‌స్టాండ్ ?"

"మరెలాగ సార్ ? మన టెక్నిక్ యేదీ ఆయనమీద పన్చేయదంటారా ?" అన్నాడు నిరాశగా రాంబాబు

"అవును ! మియర్ వేస్ట్ ముఖ్యంగా ఇందాక నువ్ చెప్పావే — క్రికెట్ టెక్నిక్— అది అస్సలు పన్చెయ్యదు ఆ విధంగా నువ్వతన్ని ఎక్స్‌ప్లాయిట్ చెయ్యలేవు ఆయనకి క్రికెట్ పిచ్చి వుందనుకున్నా నువ్వేం చేస్తావ్ ? కపిల్‌దేవ్ గొప్ప కేప్టెనండీ అంటావు వరల్డ్ కప్ గెలవటం మన ఇండియాకే గర్వకారణం సార్ అంటావు ఇంకా గవాస్కర్ తిరిగి ఫామ్‌లోకి వొస్తాడనీ, రాబోయే పాకిస్తాన్ జట్టును మనవాళ్ళు చిత్తుగా కొట్టేస్తారనీ ఏమేమో చెబుతావు—అవునా ? ఇదంతా విని సింపుల్‌గా ఆయనేమంటాడో తెలుసో ? ఐనో ఆల్ దీజ్ థింగ్స్ ! యు కెన్ గో అవుట్ అని — వింటున్నావా ?"

— ఈ మాటలు చెప్పి రమణారెడ్డి వెళ్లి తన సీట్లో కూర్చున్నాడు

ఆయనతోపాటు రాంబాబు చుట్టూ నిలబడ్డ స్టాఫ్ కూడా కదిలి యెవరి సీట్లలోకి వాళ్లు చేరిపోయారు

"సార్ ! మా మరదలు పెళ్లిసార్ !" మళ్లీ అన్నాడు రాంబాబు దీనంగా, ఆఫీసరుగారి మూసివున్న ఛాంబర్ తలుపుల వంకా, రమణారెడ్డి వంకా మార్చి మార్చి చూస్తూ

రమణారెడ్డి యేదో రాయబోతున్న వాడల్లా ఆగాడు — "నిన్ను చూస్తే జాలేస్తుందోయ్ రాంబాబూ ! మరదలు పెళ్లి కాదుగదా నీ కూతురు పెళ్లి అన్నా ఆ కర్కోటకుడు సెలవు ఇవ్వడు కనుక భగీరథ ప్రయత్నాలు మాని నీ పని చూసుకోవటం మంచిది "

"సార్ ! కనీసం రెండ్రోజులు మీరే ఎలాగైనా యిప్పించాలి సార్ "

"నో నెవ్వర్ ! ఆ కర్కోటకుడి అందరూ వొక్కటే ఐకాంట్ హెల్ప్—"

స్టాఫంతా జాలిగా చూశారు రాంబాబు వంక

రాంబాబు అవమానం ఫీలయ్యాడు మొహం కందగడ్డలా అయ్యింది ఆగ్రహంతో టేబుల్ మీద పిడికిలి బిగించి ఒక్కగుద్దు గుద్దాడు ఆ చప్పుడుకి అదిరిపడి అంతా అతనికేసి చూశారు

—"మీరెవరూ సాయం చెయ్యకుండానే నేను వారం రోజుల లీవ్ గ్రాంట్ చేయించుకుంటాను చూస్తారా ? మీకు దమ్ములుంటే నాతో ఛాలెంజ్ చెయ్యండి" బిగ్గరగా అరిచాడు

ఈ మాటకి ఆఫీసులో అంతా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు రాంబాబుకి మతిగానీ చలించిందేమోని అనుమానంగా చూశాడు సెక్షన్ ఆఫీసరు రమణారెడ్డి

"ఆర్‌యూ ఆల్‌రైట్ మిస్టర్ రాంబాబూ ?" అని ప్రశ్నించాడు

"యస్ సార్ ! ఐయామ్ క్వయిట్ ఆల్‌రైట్ లెట్ మీనో ఎనీబడీ గోయింగ్ టు ఛాలెంజ్ మీ" యింకా బిగ్గరగా అరిచాడు రాంబాబు టేబిల్ మీద మరో గుద్దు గుద్దుతూ

అతని అవతారం చూసి బిల బిల మంటూ మళ్లీ స్టాఫంతా రాంబాబు చుట్టూ మూగిపోయారు రమణారెడ్డి కూడా లేచి జేబుల్లో చేతులుంచుకొని బూట్లు టక టక లాడించుకొంటూ నడిచొచ్చాడు

"బి బోల్డ్ మై బోయ్ !" అన్నాడు అతన్ని శాంత పర్చడానికి

"నో ! నాటెటాల్ ! చెప్పండి ఎవరు ఎంత ఛాలెంజ్ చేస్తారు నాతో —" వెనక్కి తగ్గకుండా అన్నాడు రాంబాబు

"ఓకే ! నీకంత తిమ్మిరిగా వుంటే నా వంతు పందెం ఇరవై రూపాయలు నువ్‌గనుక వారం రోజులకి లీవ్ గ్రాంటు చేయించుకొస్తే ఈ ఇరవై నీవి లేదా మరో ఇరవై నువ్ నాకివ్వాలి—" యూడీసి వెంకట్రావ్ డబ్బును మధ్యవర్తిగా సెక్షనాఫీసరుకి అందజేస్తూ అన్నాడు

"నా వంతు పందెం పాతిక "

"నా వంతు ముప్పయ్ "

"నా వంతు ఏభయ్ —"

దాదాపు ఆఫీసు స్టాఫంతా పందెం కాసారు డబ్బంతా రమణారెడ్డిగారి చేతిలో చేరిపోయింది


"మరి మీ మాటేమిటి ? మీరు పందెం కాయరా సార్ ?" అన్నాడు నిబ్బరంగా చూస్తూ రమణారెడ్డి నుద్దేశించి రాంబాబు

"ఓయస్ ! వై నాట్ ! కానీ నీ మొండిధైర్య మేమిటో నా కర్థం కావటం లేదు రాంబాబూ ! మరదలు పెళ్లికి ఈ ఆఫీసులోనే కాదు మరే ఆఫీసులోనూ వారం రోజులకి సెలవు ఇవ్వరు నువ్ ఓడిపోతే ఇంతమందికి డబ్బు చెల్లించాల్సి వొస్తుంది ఇవ్వకపోతే నీ జీతంలోంచి కట్ చెయ్యాల్సి వొస్తుంది తెలుసా ?"

"తెలుసు సార్ !" చిరునవ్వుతో అన్నాడు రాంబాబు — "ఇంతకీ మీ బెట్ సంగతేమిటి ?"

"నా వంతు బెట్ వంద రూపాయలు —" అన్నాడు రమణారెడ్డి

"ఓకే సార్ ! ఆ మొత్తం డబ్బు



## కోర్కె తీర్చే యంత్రం

ప్రియమైన సోదర సోదరీమణులారా ! మేము యిచ్చే ఈ యంత్రమును మీ కుడి చేతి వ్రేలికి ధరించితే మీ కోర్కెలు సిద్ధించ గలవు. పరీక్షలో కృతార్థత, వ్యాజ్యంలో గెలుపు,వ్యాపారంలో విజయం,మంచి ఉద్యోగ ప్రాప్తి, తప్పిపోయి మీ అప్తులు దొరుకుట, ప్రేయసీ ప్రియుల కలయిక సంభవమగును. వెల రు. 25/—మాత్రం. పోస్టేజి అదనం.

**P. N. GUPTA & Co., (W-1)**
P.O. LALBIGHA (Gaya)



*డా॥ వి. వి. కె. రావ్, B.A.*

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్కలనము లకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

**రావ్సూస్ క్లినిక్**
టి బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 3700 & 4010.


## గ మ ని క

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే వంటలా?" అంటారు. కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని— సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

—సం.

## 'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

# ఛాలెంజ్ !

ఎంతయిందో ఒక్కసారి లెక్కించండి. ఈలోగా లీవ్ అప్లికేషన్ రాస్తాను—'' అన్నాడు రాంబాబు కాగితం కలం తీసుకుంటూ.

ఆఫీసులో వాళ్ళంతా చోద్యం చూస్తున్నట్లుగా వుండిపోయారు. అందరికీ రాంబాబో వింత జంతువులా అగుపించాడు.

రమణారెడ్డి డబ్బు లెక్కించాడు. మొత్తం నాలుగు వందల తొంభై రూపాయలున్నాయ్. ఈలోగా రాంబాబు అప్లికేషన్ రాయటం పూర్తిచేశాడు.

''మొత్తం ఫోర్‌నైన్టీ రూపీసోయ్—''
చెప్పాడు రమణారెడ్డి.

''ఓకే సార్ ! మరి నేను వెళ్లిరానా ఆఫీసరు ఛాంబర్‌లోకి ?'' అన్నాడు రాంబాబు వెళ్ళడాని కుద్యుక్తుడవుతూ.

రమణారెడ్డి చెయ్యి కుడివైపు పాంటు జేబులోంచి మరోసారి బైటకొచ్చి రాంబాబు భుజంమీద పడింది— ''డోంట్ బి చైల్డిష్ రాంబాబూ...! మరోసారి ఆలోచించు. నీకు లీవ్ ఎట్లాగూదొరకదు. ఎంతో పెద్ద కారణముంటే తప్ప వారం రోజుల సెలవు నీకీ సమయంలో దొరకడం ఇంపాసిబుల్. నా మాట విని బెట్ వెనక్కి తీసుకో. లేకపోతే చాలా నష్టపోతావ్—''

''నో... నెవ్వర్‌సార్...!'' రాంబాబు రఫ్‌గా ముందుకి నడిచాడు. స్వింగ్ డోర్స్ నెట్టుకొని ఆఫీసరుగారి గదిలో జొరబడ్డాడు. తలుపులు వెనకనుంచి మూసుకున్నాయి. ఊపిరి బిగపట్టుకొని స్టాఫంతా అటు చూడసాగారు.

* * *

పదిహేడు నిముషాల తర్వాత ఛాంబర్ తలుపులు తెర్చుకొని బయటకొచ్చాడు రాంబాబు. చకచకా నడుస్తూ సెక్షన్ ఆఫీసరు రమణారెడ్డి టేబుల్ ముందుకి పోయాడు. తను తెచ్చిన అప్లికేషన్ ఆయన ముందు పడేస్తూ— ''సార్ ! కర్కోటకుడుగారు వారం రోజులకి కాదు పది రోజులకి సెలవు గ్రాంట్ చేసారు. కావాలంటే చూస్కోండి. అలాగే ఆ పందెం డబ్బు కూడా ఇలా పారేయండి'' అన్నాడు.

కాగితాన్ని చదివిన రమణారెడ్డి ఉసూరు మన్నాడు. కళ్ళద్దాలు సవరించుకొంటూ నమ్మలేనట్లుగా రాంబాబు వంక చూశాడు. క్షణాల మీద ఆ అప్లికేషన్ కాగితం ఆఫీసు స్టాఫ్ అందరి చేతులూ మారంది.

అందర్లోంచి నిరాశగా నిట్టూర్పులు వెలువడ్డాయి—

నమ్మకపోవడానికీ ఆస్కారం లేదు. ఆకు పచ్చటి అక్షరాలతో పదిరోజులకి సెలవు గ్రాంటు చేసినట్లుగా రాసుంది దానిమీద. కింద కర్కోటకుడి సంతకం కూడా వుంది.


''ఎలా సాధించావోయ్...? కొంపతీసి కత్తిగానీ చూపించి బెదిరించలేదుకదా ?'' అన్నాడు అందర్లోకి తనే ముందు మాట్లాడుతూ రమణారెడ్డి.

''ముందా పందెం డబ్బు యిలా పారేయండి సార్ ? తర్వాత చెప్తాను—''

అతని నిర్మోహమాటానికి ఒకపక్క వొళ్ళు మండుకొచ్చినా చేసేదిలేక నోట్లు లెక్కబెట్టి ఇచ్చాడు. రాంబాబు సంతోషంగా డబ్బు జేబులో పెట్టుకొంటూ అందర్నీ ఓమారు పరిశీలనగా చూసి అన్నాడు—

''మా మరదలు పెళ్ళని నేనెంత చెప్పినా మీరు పట్టించుకోలేదు. చాలా చిన్న కారణంగా దాన్ని త్రోసిపారేసారు. మా మరదలెవరో తెలుసా మీకు...? ఆమె మరెవరోకాదు ఈ కర్కోటకుడి

యువభారతి 20వ వార్షికోత్సవ సందర్భంగా ఇటీవల జరిగిన 'సంస్కృత సాహితీ లహరి' కార్యక్రమంలో 'నాగానందం' నాటకాన్ని గురించి ప్రసంగిస్తున్న శ్రీ ఘనశ్యామల ప్రసాదరావు, డా. సి. నారాయణరెడ్డి, శ్రీ ఎల్. మాలకొండయ్య, శ్రీ అవధానం చంద్రశేఖరశర్మ, డా. ఇరివెంటి కృష్ణమూర్తిగార్లని చిత్రంలో చూడవచ్చు.



# హైదరాబాదు నోట్‌బుక్

## మహామహోపాధ్యాయ నూకల చినసత్యనారాయణ :

హైదరాబాద్ సంగీత కళాశాల ప్రిన్సిపాల్, మహామహోపాధ్యాయ శ్రీ నూకల చినసత్యనారాయణగారు ఇటీవల దక్షిణ, ఉత్తర అమెరికాలలో ఆరునెలలపాటు జరిపిన సంగీత జైత్రయాత్రకు ఒక ప్రత్యేకత ఉంది నూకలవారు అమెరికాలో కర్నాటక సంగీత విద్యార్థుల శిక్షణ కోసం దాదాపు 30 క్యాసెట్లు, వీడియో క్యాసెట్లు అందజేసి వచ్చారు ఇవి అక్కడి సంగీత ప్రియులైన భారతీయులకు, అమెరికనులకు ఎంతగానో ఉపయోగపడుతాయి నూకలవారు వాషింగ్టన్‌లో గడిచిన మే 28, 29 తేదీలలో జరిగిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం ద్వితీయ మహాసభలో గానకచ్చేరీ జరుపడానికి వెళ్లారు ఆయన గానసభను ఆస్వాదించిన శ్రోతలు ఉత్తర దక్షిణ అమెరికాలలో మరికొన్ని కచ్చేరీలు జరుపండని కోరారు ఆయన వయోజన సంగీత విద్యాశిక్షణ అక్కడి తెలుగు వారిని ముగ్ధులను చేసింది డాక్టర్‌నున్న, ఆయన శ్రీమతి డాక్టర్ సీతాలక్ష్మిగార్లకు ఈ పద్ధతి బాగా నచ్చింది డాక్టర్ సీతాలక్ష్మికి నూకలవారు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు దానిని పిట్స్‌బర్గ్ శ్రీ వేంకటేశ్వరాలయం నిర్వహణ సంఘం రికార్డు చేసింది ఉన్నత శిక్షణకు డాక్టర్ సీతాలక్ష్మి, ప్రారంభ శిక్షణకు మంజులనున్న, అనితా చెన్నపాటి విద్యార్థినులు నూకలవారు త్యాగరాజ పంచరత్న కీర్తనలపై విడిగా మూడు, 72 మేళకర్తలపై నాలుగు, 31 రాగాలపై రెండు క్యాసెట్లు సిద్ధపరచారు గడచిన ఆగస్టు 6న పిట్స్‌బర్గ్ వేంకటేశ్వరాలయంలో జరిపిన రెండుగంటల కచ్చేరీకి విడిగా కొన్ని క్యాసెట్లు, వీడియోలు తయారయాయి వీటి హక్కులన్నీ వేంకటేశ్వరాలయంవే ఎన్నో అమ్ముడుకూడపోయాయి డాక్టర్‌నున్న, డాక్టర్ సీతాలక్ష్మినున్నగార్లు వేంకటేశ్వరాలయం నిర్వహణ సంఘంలో సభ్యులు కావడం వల్ల, ఆలయానికి మేలైన రికార్డింగ్ యంత్ర పరికరాలు వున్నందున ఇదంత సాధ్యమయింది అమెరికాలో నూకలవారు కర్నాటక సంగీత ప్రచారానికి చేసిన మరొక గొప్ప కృషి ప్రిన్స్‌టన్, కొలంబియా, కొలరాడో, డెన్వార్, విస్కాన్సిన్ మున్నగు విశ్వవిద్యాలయాలలో ప్రదర్శక ప్రసంగాలు జరుపడం విస్కాన్సిన్ విశ్వవిద్యాలయం సంగీత శాఖ ప్రసంగానికి చాల సంతోషించింది డెన్వార్ విశ్వవిద్యాలయంలో నూర్ల రారు అమెరికా విద్యార్థులు సహజంగా మోహనరాగంలోని 'నిరజ దళ నాయన' కీర్తనను పాడేట్లు చేశారు నూకలవారు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని 30 రాష్ట్రాలలోను, కెనడాలో టోరాంటో, అట్టావా, మాంట్రియల్‌లలోను మొత్తం 60 కచ్చేరీలు చేశారు అక్కడివారు పాశ్చాత్య సంగీతంపై ఆదరం వున్నా, కర్నాటక సంగీతం పట్ల ఎంతో ఆసక్తి చూపి ఆనందించారు కచ్చేరీలు శ్రోతలతో కిటకిటలాడాయి నూకలవారి సేవను గుర్తిస్తూ, పిట్స్‌బర్గ్ వేంకటేశ్వరాలయ నిర్వాహకులు



ఆయనను 'ఆస్థాన సంగీత విద్వాన్' పదవితో గౌరవించారు న్యూయార్క్ హిందూ దేవాలయం వారు, హరేరామ హరేకృష్ణ బృందావన్ దేవాలయం వారు ఆయనను సన్మానించారు అక్కడ జీవితం ఉత్సాహకరంగాను, ఫలవంతంగాను వుందని, వాతావరణం కాలుష్యరహితంగాను, ఆహారం పుష్టికరంగాను, రోడ్లు విశాలంగాను, శుభ్రంగాను ఉన్నవని, ప్రతి ఇంటికీ పచ్చికబయలు వుందని ఆయన తెలిపారు తరాల అంతరం కన్పిపిస్తుందన్నారు అక్కడి డాక్టర్ కె వి విశ్వనాథన్ వారం వారం రేడియోలో సంగీతం గురించి కార్యక్రమం నిర్వహిస్తారు ఆయన నూకలవారి ప్రసంగాలను రేడియో కోసం సిద్ధపరచారు నూకలవారు కే జి ఎన్ యు రేడియో కోసం 'గంగ నుంచి నైలుకు' అనే శీర్షిక కింద సంగీత కార్యక్రమం రూపొందించారు చికాగో కచ్చేరీలో డాక్టర్ కృష్ణమూర్తి అనేవారు 50 డాలర్లు, మరొకరు 50 డాలర్లు బహూకరించారట శాన్‌ఫ్రాన్సిస్కోలో డాక్టర్ మాధవన్ కుట్టీ ఏర్పాటు చేసిన కచ్చేరీకి 200 మంది సంగీత విద్వాంసులు వచ్చారట డెన్వార్‌లో నూకల రేడియోలో పాడారు అక్కడి గొప్ప క్షయరోగ పరిశోధకులు డాక్టర్ గంగాధరం ఈయన శిష్యులయ్యారు హ్యూస్టన్‌లో శ్రీలాల్‌గుడి జయరామన్ నూకల వారిని చూచి, తన కచ్చేరీని ఆపి, ఆయన రాక తనకొక గౌరవమని ప్రకటించారు నూకలవారు 1983 మే 24 నుంచి నవంబర్ 4 వరకు సంగీత జైత్రయాత్ర జరిపి భారతదేశానికి తిరిగి వచ్చారు

## ఉపశ్రుతి :

ఏంసార్, మీ తెలుగువారు భగత్‌సింగ్‌ను భగవత్‌సింగ్ అంటారు, భగవత్‌ఝా ఆజాద్‌ను భగత్‌ఝా ఆజాద్ అని అంటారేమిటి ? — అనడిగాడు ఒక హిందీ మిత్రుడు వెర్రివాడా, భక్తునికీ, భగవంతునికీ చివరికి భేదం సమసిపోతుంది కదోయ్ ! — అన్నారు మా మాటలు వింటున్న ఒక అద్వైతి ★

---

రెండో కూతురే వరుసకి నాకు మరదలు అవుతుంది–''

''మైగాడ్ ! ఎంత నాటకమాడావోయ్'' ఒక్కసారిగా నోరు తెరిచారందరూ

''అయితే ఆఫీసరుగారికి నువ్ బంధువన్న మాట –''

''అవును –'' చిరునవ్వుతో అన్నాడు రాంబాబు

''అయితే మాత్రం ? కర్కోటకుడికి బంధుప్రీతి నచ్చదే నీకు పెళ్లి కూతురు వరుసకి మరదలైనంత మాత్రాన, ఆమె ఆఫీసరుగారి కూతురైనంతమాత్రాన, నీకిన్ని రోజుల సెలవు యెలా గ్రాంట్ చేశాడు ? ఇందులో ఏదో తిరకాసు వుంది–'' అప్పటికీ నమ్మకుండా తీక్షణంగా చూస్తూ అన్నాడు రమణారెడ్డి

ఈ మాటకి రాంబాబు బిగ్గరగా నవ్వాడు

''యూ ఆర్ జీనియస్ సార్ !'' అంటూ రమణారెడ్డికో మెచ్చికోలు కామెంట్ పాస్ చేసి, చంకలోవున్న వెడ్డింగ్స్ అందరికీ పంచిపెట్టాడు

''మోసం ! ఇదన్యాయం !!'' శుభలేఖలు చూసుకున్న వారందరూ ఒక్కసారిగా గొల్లుమన్నారు.

''బ్లడీ ఇడియట్ !'' గొణుక్కుంటూ ఆగ్రహంతో తలెత్తాడు రమణారెడ్డి

అప్పటికే రాంబాబు ఆఫీసు వొదిలేశాడు ఇంతకీ ఆ శుభలేఖలో ఏముంది ??

వెరీ సింపుల్ ! రాంబాబు చెప్పినవేవీ అబద్ధాలుకావు అతని మరదలు పెళ్లి మాట నిజమే ఆ మరదలు తండ్రి కర్కోటకుడుగారే నన్నమాట కూడా నిజమే

ఎటొచ్చీ వరుడు మాత్రం మన రాంబాబే !! ★